చిన్నకథ

జీవితంలో చిత్ర విచిత్రమైన మనఃప్రవృత్తి లున్నవారిని కలుసుకుంటాం. వారిని విమర్శించి ఆశ్చర్యపడతాం. భూపతి విషయంలో కూడా అంతే అయింది.

భూపతిని ఎన్నడూ మరవలేను. అతను నాకు పొరిగి పుట్టలంతయినా సాయం చేయలేదు—ఆత్మీయులిలా చేయవలో మనల దారిని తాను పోయాడు. గుండెలో మాత్రం మైలురాయిని దాటిపోయాడు. అతడు మదరాసులో వుంటూ దనుకుంటాను. అక్కడ అతనికి జీవనాధారం ఎక్కువ వుందట. మదరాసు వెళ్ళినప్పుడల్లా పెద్దవాడిలా అతని కోసం అన్నివీధులూ-అన్ని సందులూ గాలిస్తాను. కాని, ఈ క్షణంవరకు ఫలితం శూన్యమే!

అతనితో పరిచయంకూడా చాలా చిత్రంగా జరిగింది! ఒకనాడు గదిలో నిద్దురపోతున్నా. పీడి తలుపు చప్పుడు విని ఉలిక్కిపడి లేచాను. లేక తలుపు తీసి వచ్చిన వ్యక్తిని చూచేసరికి అమితాశ్చర్యం కలిగింది. అతను నమస్కరించాడు. ప్రతి నమస్కారం చేశాను. లోనలికి పిలిచి కుర్చీలో కూర్చోమన్నాను. కూర్చున్నాడు. మాసిన గెడ్డం-బట్టలు కూడా మాసి పోయాయి-గూడ కట్టుపంచి-ముతక బొక్కా. మీద ఓ చిన్న అంగీ-ష్టం! కాని, అతని కళ్లమాత్రం అమితంగా ఆకర్షించాయి. నింహాన్ని సయితం నిరాయుధుడిగా నిలిచి చీల్చి చెండాడగల్గిన మనస్థయిర్యాన్ని ఆ కళ్లు ఎత్తి చాటాయి! అతను నవ్వుతున్నాడు. కాని, అతని శుష్కవదనంలో మందహాసం ఎప్పుడూ వుంటుందని తరువాత తెలుసుకున్నాను. "అత నెవరా" అని యోచించాను. కాని, బుర్ర బ్రద్దలు కొట్టుకున్నా సమాధానం రాలేదు. చివర కళ్ళను నలుపుకుంటూ అడిగి కెదురుగా కూర్చున్నాను.

"మీకుక్రమ కలిగించినట్టున్నాను. క్షమించండి" అన్నాడు.

"పరవాలేదు. కాని, మీ రెవరో అర్థం కావటంలేదు" అన్నాను సంకోచంతో.

"మీరు అర్థిస్తు సుందరంగారికి కొన్ని కొత్తముక్కల పుస్తకాలు ఇస్తా నన్నారట కదూ? అని పట్టు కెరదామని వచ్చాను." అన్నాడు వివరంతో.

ఓహో! సుందరంగారు తన యింటికి ఎవరో కొత్త అర్థిస్తు వచ్చారని, అతనికి కొన్ని కొత్తముక్క పుస్తకాలు కావాలని అడిగారు. ఆ అర్థిస్తు మీరే నన్నమాట' అన్నాను.

'అవునండి....తిండిలేక, పనిలేక ఈ పూట వస్తే పాపం! అభిమానంతో ఆదరించాను. ఆయన దయ లేకపోతే ఈ పాటికి నా ప్రాణాలు ఎక్కడ వుండేవో! ఆదరించి ఇంత అన్నం పెడ్తున్నారు. ఏమైనా కొనుక్కుతిన మని ఛిల్లరపాటి యిచ్చారు. ఆయన దగ్గరుండి నా అర్థి ఇంప్రూవ్ చేసుకుందామనుకుంటున్నా' అని ఆగాడు.

"సారీ—ఈ దేశంలో రచయితలకూ, అర్థిస్తులకూ, గాయకులకూ ఒకరేమిటి? కళ కిమల్లక ప్రోత్సాహం, ఆదరం వుండదు.... ఇంకా ఉపేక్ష?"

'భూపతి

నిజంగా కళాకారుడు 'భూపతే' నని పించింది!

లోపలికెళ్లి పెదకి కొన్ని పాత పత్రికలు, పొట్లం వున్నకాలు తీసుకు వచ్చి ఇచ్చాను. 'ఇవి మీకేమన్నా పనికొస్తాయా?' అనడిగాను. భూపతి ఓ అయిదు విమిషాలు అస్సీ తిరగేసి "ఇందులో పనికొచ్చేవి చాలా వున్నా యండి ముఖ్యంగా ఈ 'ఆలోచన' అన్న వర్ణచిత్రం చాలా బాగుం దండి. మళ్ళీ మీకు రెండు రోజుల్లో పుస్తకాలు తిరిగిచ్చేస్తాను." అన్నాడు.

"పరవాలేదు. మీ యిష్టం వచ్చినప్పుడివ్వండి. అంతగా మీ కవసరమయితే ఉంచుకోండి."

భూపతి నమస్కారం చేసి వెళ్ళిపోయాడు. ఆ రాత్రి ఆర్థిస్తు సుందరంగారింటికి వెళ్ళాను. భూపతి భోంచేస్తున్నాడు. వాళ్ళు సినారెసులు కనుక అచారానికి అబద్ధం రాకుండా పీటి అడుగుమీద భూపతికి ఆకు వేశాడు. మంచినీళ్ళిచ్చాడు అధ్వానంగా వున్న దారు కలుపుకుని ప్రీతిగా భోంచేస్తున్నాడు. "సుందరంగా వున్నారా?" అనడిగాడు భూపతిని. "లే రండి. ఎక్కడికో స్లీయిర్ రాయటానికి వెళ్ళాడు. కూర్చోండి. వస్తాడు" అని కుర్చీ చూపించాడు.

"ఈ భోజనం మీకు రుచిస్తోందా?" అనడిగాను కూర్చుంటూ.

"అమృత ప్రాయంగా వుందండి" అన్నాడు మంచినీళ్ళ గ్లాసు అందుకుంటూ.

మరపురాని భూపతి

"అందుకే పెద్దలు ఆకలి రుచి యెరుగదు నిద్ర సుఖమెరుగదన్నారు"

భూపతి మాటలు మధురమవ పోయింది. అతనికా మాటలు రుచించలేదేమ కున్నాను.

"మీ దయవల్ల సాయంత్రం ఓ చిన్నపని తగిలింది దండి" అని ఉపక్రమించాడు.

శ్రీ ఆర్. యం. చిదంబరం

'నా దయేమిటి? అంతా దేవుడి దయ-కొంపతీసి మీరు నాస్తికులు కాదు కదా?' అన్నాను నవ్వుతూ. కా దిన్నట్లుగా తల నూపి 'టీ బార్బర్ షాప్ బోర్డు వ్రాశా నండి. అక్కడే కూర్చుని రాయమన్నారు. రాశాను,' అన్నాడు 'ఏమాత్రం బాగుకిందా?'

'మూడుయాపాయ లిస్తా మన్నాడు....ఇంకా ఇవ్వలేదండి. రేపుప్రొద్దున రమ్మన్నాడు. కాని ఈపూట్లో లాభం లేదండి. కాళ్ళుగిట్టబట్టు వీధు లన్నీ తిరిగినా పనిదొరకటంలేదండి. చెత్తింతా చెత్తలో కలుస్తుంది. అలాగే దనవంతుడి దగ్గరికి లక్ష్మీపరుగెడుతుంది' భూపతి ముఖంలో కొద్దిగా విషాద ఛాయలు గోచరించాయి. కాని చిరునవ్వు మాత్రం చిందులాడుతూనే వుంది.

సుందరంగారు వచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది. ఆయన భూపతిగురించి ఘనంగా చెప్పాడు. అతని అర్థంలో జీవకళ వుందన్నాడు ఏది ఎలా వున్నా సుందరంగారి విశాలహృదయానికి ఆశ్చర్యపడ్డాను.

మరునాడు సాయంత్రం భూపతి పార్కు దగ్గర కనిపించాడు. అతని వళ్ళంతా నీటితో స్నానంచేసినట్టు తడిసిపోయింది. నాప్రక్కనే వచ్చి కూర్చున్నాడు.

'ఆ బార్బరు షాపువాడు డబ్బివ్వలే దండి. వాడి మర్యాద మండిపోను. ఈ ఎండలో తిరగలేక చస్తున్నాను. ఇదే మరొక పేరున్న అర్థి స్థయితే. వాడింటికి చెమటలు కక్కుకుంటూ పరుగెడతాడు. ఆ బోర్డు రాయడానికి వాడు వదిరూపాయ లడుగుతాడు. కిక్కురు మనకుండా పరే నంటాడు. నన్ను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు అర్థిస్తు వాళ్ళని తిప్పి చివరికి బోర్డు రానిస్తాడు. నేను వాళ్ళ కాళ్ళదగ్గరకు వెళ్ళిన దరిద్రుడిని కనుక ఎన్నిసార్లయినా తిప్పుతాడు. అంత మహిమాపేరులోవుంది'అని ఏక ఘాటీగా అన్నాడు.

భూపతి అన్నమాటలు నిజమే నేమో అనిపించాయి. మళ్ళీ ప్రారంభించాడు—

'ప్రొద్దున్న వెడితే యజమాని లేకన్నాడు. మధ్యాహ్నం మంచుపెంకలో కాళ్ళు నెత్తిన పెట్టుకొని వెడితే చిల్లర లే దన్నాడు. పెద్ద నోటు వుందట. సాయంత్రం వెడితే కొట్టు తాళం వేసుంది. ఆ బోర్డును వెంట తీసుకు వద్దా మనిపించింది'.

'సుందరంగారిని వెంటతీసుకు వెళ్ళండి. అని సలహా యిచ్చాను.

'అదే నేనూ అనుకుంటున్నా—సుందరం గారు ఓ చిన్నబోర్డు రాయ మన్నారు....మరి వెడితాను' అని వెళ్ళిపోయాడు.

భూపతి విషయం అప్పట్లో ఆశ్చర్యం కలిగించక పోయినా తరువాతి కలిగిస్తోంది అతన్ని తలచుకుంటుంటే తెలియని బాధ కూడా కలుగుతోంది. అత నెప్పుడు కనిపిస్తాడో ఏమో!

ఆ మరునాడు మధ్యాహ్నం సుందరంగారింటికి వెళ్ళాను. ముఖ్యంగా భూపతిని చూద్దామని. మిడుం ఫోర్టులో భూపతి కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. నన్ను చూచి నమ్మని ఆహ్వానించాడు. అతని ఎక్కి దాపు మీద కూర్చున్నాను.

"ఆ బోర్డుకు డబ్బు ముట్టిందా?" అనడిగాను.

"ఈ వేళ తరదయం వెళ్ళా నండి చిన్న కుర్రా డున్నాడు. యజమాని లేడు. వట్టి చేతులతో తిరిగి వచ్చాను" అన్నాడు.

"సుందరంగారిని తీసుకెళ్ళలేకపోయారా?"

"ఆయనకు లక్ష పనులు. తీరిక లేక పోయింది" అని దిగ్భ్రాంతుడు.

"ఏం పుస్తక మది?"

"ఇంగ్లీషు పుస్తకం నెకరుం పాశానిదండి. నాకు ఇంగ్లీషు రాదు. సుందరంగారే తీరిక వున్నప్పు డిల్లా చెబుతుంటాడు. చ దు వు తుంటాను. ఇప్పుటికి నెకంయిపారం స్టాండర్డ్ వుంది" అన్నాడు.

సుందరంగారిని గురించి అతగా లన్న ఆలోచనే తట్టలేదు. అసలు వచ్చింది భూపతి కోసమేగా?

"మీరు పెళ్ళి చేసుకో లేమిటండి?" అనడిగాను. అడిగిన తరువాత నా తెలివి తక్కువకు చింతించాను."

"పెళ్ళాండి?" అని భూపతి నవ్వాడు.

"నాప్రతుకు బాగుండే అది అవసరమయ్యేది. అసలు పెళ్ళి అవసర మంది. ఏదో ఇంత తిండికిదొరికితే ఏ పంచనో హాయిగా నిద్రపోవచ్చు. అనవసరంగా మెడకు ఉరి త్రాడు కట్టుకోట మెందుకు?" అన్నాడు టూకీగా.

ఆ మాటలు నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. పెళ్ళిని గురించి భూపతి ఎంత చులకనగా మాట్లాడాడు! భూపతి మనస్తత్వాన్ని గురించి ఆలోచిస్తుంటే మతి పోయేది!

"అదీకాక నాకు పెళ్ళంటే అసహ్యమే స్తోందండి, నన్ను నేను సంస్కరించుకోవాలి. ఏదో గమ్యంగా తిరగాలి. ఎన్నో విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా భార్య మనసును కలచినవా డవుతాను. అన్ని భార్యతలూ మీద పడతాయి. చింతలు వంతెలుగా పెరుగుతాయి. అంతకంటే నా యిష్టం వచ్చినట్టు తిరుగుతాను. నన్నెవరూ అడగరుగా. నేను ఆకలితో వున్నా, మంచి బట్టలు కట్టుకోక పోయినా తల దువ్వుకోక పోయినా ఎవరూ అడిగేది లేదు. ఇలా స్వేచ్ఛగా ఉండటమే మే లనిపించింది" అని ముగించాడు.

ఈ మాట లంటుంటే అతనిముఖంలో ఆనందం తేజరిల్లిపోయింది!

"నేను రేపు వెళ్ళిపోతున్నానండి" అన్నాడు భూపతి వున్నట్టుండి.

"మద్రాసుకా?" అనడిగాను భూపతికి ఆ పట్టణమంటే ప్రీతి ఎక్కువ.

"కా దండి, ఇటు విశాలపట్టణం వైపు పోదాను" "ఏం? ఈ ఊరు బాగాలేదా?"

"ఊరికే! లక్షణంగా వుంది. కావలసినంత మంది లక్షాధికారు లున్నారు. నీమాటున్నాయి కాలేజీ లున్నాయి. అన్నీ ఉన్నాయి."

"ఒక్క ఆదరణతప్ప" అని ముగించాను'

"అదీ ఉంది. ఆదరణ ఇక్కడ ఏరులై పారుతోంది. సుందరంగార్ని ఎంత కాలం బాధించటం చెప్పండి? ఆయన లక్షాధికారి కాదుగా—తేరగా నన్ను మేపడానికి? అందుకని అలా పోతాను. ఏదైనా పనికొరుకుతుంది"

ఆప్తమిత్రుడు వెళ్ళిపోతున్న ట్లనిపించింది! నిజానికి దుఃఖంకూడా కలిగింది.

"అయితే, మళ్ళీనాకా?" అనడిగాను.

"ఆతె! రాకపోవటమేం? తప్పకుండావస్తాను. రెండు మూడునెలలు పోయాక వస్తాను.... మిమ్మల్ని చూడకుండా ఉండగలనా?"

నవ్వుతూ అన్నాడు భూపతి. చివరి వాక్యం నన్ను ఆలోచనలో ముంచెత్తింది. భూపతికి పన్నులోంచి అయిదు రూపాయలు తీసివ్వబోయాను. అభిమానంతో తిరస్కరించి 'సాయంత్రం ఆ బోర్డుకు డబ్బు ముడుతుంది లెండి' అని ముక్తసరిగా అన్నాడు.

ఆ మరునాడే భూపతి వెళ్ళిపోయాడు. ఏ వూళ్లో ఉంటాడో? అతన్ని చూడకుండా ఉండలేక పోయాను. కనీసం రెండుసార్లయినా వ్యథగా సుందరంగారి రింటి ముందు గా వెళ్లేవాడిని. అప్పుడు భూపతి కూర్చున్న పల్చటి చాపను కిలువుకుని ఆ అన్నానే అమృత ప్రాయంగా ఆరగిస్తూ వుంటాడని, ఓ సారి-ఇంగ్లీషు పుస్తకం చదువుకుంటాడని, మరోసారి-ఏదోర్డో. లేక స్లయిడో రాస్తుంటాడని, మరోసారి-ఇంటికప్పుకేసి చూస్తూ ఏడుకుంటాడని, మరోసారి-ఇలాగ అనుకుంటూ, ఊహించుకుంటూ పోయేవాడిని. సుందరంగారిని రోజూ 'భూపతి వచ్చాడా?' అని ప్రశ్నించే వాడిని. ఒకనాడు ఆయన "అతని కోసం తెగతపనుకుంటున్నారే? కొంపతీసి ఏమన్నా బాకీ వున్నారా?" అనడిగాడు.

ఏమని సమాధానం చెప్పను!

మూడు నాలుగు నెలలు పోయాక తిరిగి వస్తానన్న భూపతి పదిహేను రోజులకే తిరిగి వచ్చాడు. బాగా చిక్కి ఎముకల గూడులా తయారయ్యాడు. ముఖంలో కళ కాంతులు లేవు. ఎడమచేతిలో మాసినసంచీ ఉంది. ధనం సంపాదించుకుని వచ్చాడని బయలుదేరిన భూపతి తెచ్చిన దరిద్రాన్ని తలమీద అచనంగా వేసుకుని వచ్చినట్టు కనపడ్డాడు. తిన్నగా స్టేషను నుండి మాయింటికే వచ్చాడు. రాగానే నమస్కరించాడు. కాని, అతని ముఖంలో ఎప్పటిలాగ మందహాసం మెరుస్తూనే ఉంది!

అతన్ని చూడగానే నాకు కళ్ళమ్మట గిర్రున నీళ్ళు తిరిగాయి. కాని, తన స్థితిని గురించి భూపతికి కించిత్తయినా విచారమున్నట్టు కనిపించదు. ఎప్పటిలాగ ఖుషీగానే వున్నాడు.

ఈ పదిహేనురోజుల్లో కలిగిన అనుభవాలను గురించి చెప్పుకుపోతున్నాడు.

"తిన్నగా అన్నవరం వెళ్ళానండి. అక్కడ దేవుడు చల్లగానే చూచాడు. దేవుడి ఉత్సవం జరుగుతోంది. ఒకాయన కొన్ని బోర్డులు రాయించాడు. బోర్డుకు రూపాయి చొప్పున ఇచ్చాడు. మరొకరికి చిన్న స్లయిడు రాసిపెట్టాను. దానికి కొంత ముట్టింది. పరిస్థితి ఆశాజనకంగానే కనిపించింది. ఆ పూటపిడిచి ప్రక్కవూరికి వెళ్ళాను. ఆ ఊరుపేరు జ్ఞాపకం రావటంలేదు. ...ఏమిటి చెప్మా?" అని క్షణం యోచించి "జ్ఞాపకం రావటం లేదండి. నారికలో ఆగుతోంది. ఆ ఊరిలో ఒకాయన దగ్గరకు వెళ్ళాను. ఏమన్నా పనుందా అనడిగాను. సాయంత్రం రమ్మన్నాడు. సరేనని సాయంత్రం వెళ్ళాను. ఆయన కొన్ని చిత్రాలు చూపించాడు. అవన్నీ చాలా పాతవి. ఏ రాజస్థానంలోనో ఉండేవట. అందులో కొన్ని చెరిగి పోయాయట. దిద్దితాటు చేయాలట—అందం మాత్రం చెడకూడదని. చెడితే తీసుకునేదేదని ముందే హెచ్చరించాడు. కొద్దిగా ప్రయాసతో కూడుకున్నపనే. ఏమిస్తారని అడిగాను. అతని సమాధానం నాకాశ్చర్యాన్ని కలిగించింది. దిమ్మిదీ కూడా యివ్వడట. పని పూర్తయ్యేవరకు రెండు పూటలూ తిండి పెడతాడట. వారంరోజుల్లో పని పూర్తి కావాలట. హిరణ్యాక్షవరాలు కోరాడు. కళకమీదుండే అభిమానం చేతనైనా చేశాను. ఇలాగే మరికొన్ని ఊళ్ళు తిరిగాను. కాని దమ్మిడీ యెత్తు పని కూడా దొరకలేదు. ఉన్నదంతా ఖర్చయిపోయింది. ఇకముందుకు వెళ్ళలేక వచ్చేశాను." అని ముగించాడు భూపతి.

నాకు ఏం చెప్పటానికీ తోచలేదు.

"రేపు మద్రాసు వెళ్ళిపోతానండి" అన్నాడు భూపతి నెత్తిమీద పిడుగుపడ్డట్టయింది! ఎందుకో?

"రావటం, పోవటం కూడానా? కొన్నాళ్ళుండకూడదూ?" అన్నాను.

"ఎబ్బే! బాగుండదండి. మద్రాసులో వున్నప్పుడు ప్రతుకు బాగానే గడిచింది. అక్కడికే వెళ్ళిపోతాను. నన్నుమాత్రం మరిచిపోకండి.

నా కళ్ళల్లో నీళ్ళ నిండాయి.

"ఎన్నడూ మరువను. కాని, మరి నాలుగు రోజులుండమనే నా ప్రార్థన"

"అదేమిటండి? ప్రార్థన....గీర్థన అంటున్నారు. అసలు నేను మొదట్లో తప్పు ఎందుచేత విడిచిపెట్టానో చెప్పండి?'

జవాబు చెప్పటానికి కొంచెం తటపటాయించాను. 'సుందరం గారిని బాధించలేక' అని తనే సమర్థించుకున్నాడు.

భూపతిని ఆపటం నా తరం కాకపోయింది.

భూపతి వెళ్ళిపోతూ ఓ చిత్రాన్ని నాచేతిలో పెట్టి 'ఇది నేను గీసింది. నాజ్ఞాపకార్థముం చండి' అన్నాడు. చిత్రం కేసి చూచాను. ఒక విచ్చగాడు అడుక్కుంటున్నట్టు, ఒక దాత ఆదరిస్తున్నట్టు చిత్రించాడు. మరి అతని అభిప్రాయం ఏమిటో అంతు చిక్కటం లేదు.

భూపతిని రైలెక్కించటానికి వెళ్ళాను. భూపతి కంపార్టుమెంటులో కూర్చుని ఆ మాసిపోయిన సంచీని ప్రక్కన పెట్టుకున్నాడు. అతనికి ధన సహాయం చేద్దామని పించింది కాని తిరస్కరిస్తాడని వూరుకున్నాను.

ఆ బార్బరు షాపతను డబ్బివ్వ లేదు సుమండి" అన్నాడు. బండి కదిలిపోయింది!

అతనితో ఎన్నో మాట్లాడా లనుకున్నాను. కాని, దుఃఖంతో నోరు మెదవలేకపోయాను.

రైలు పొగ చిమ్ముకుంటూ పోతుంటే నా గుండెలో కారుమబ్బు లలముకున్నాయి. రెండు కన్నీటిచుక్కలు నేలమీదనలో పేరికి యింకి పోయాయి.

బార్బరుషాపు యజమాని భూపతికి మూడు రూపాయలు బాకీ! ఏనాడు చెల్లిస్తాడో?

అదే కనిపించటం-మళ్ళా భూపతి నాకు కనిపించలేదు. కాని "రామవిలాస్" అన్న భూపతి రాసిన కాఫీ హోటలుబోర్డును రోజుకు పది సారులు చూసుకుని అతన్ని చూసినట్టే తృప్తిపడతాను. పనికట్టుకుని అహోటలుకు అస్తమానం వెడుతూంటాను. ఎక్కడున్నాడో? ఏంచేస్తున్నాడో? పాపం భూపతి.

భూపతిజ్ఞాపకార్థం ఇచ్చినచిత్రాన్ని భద్రంగా దాచాను. నాజ్ఞాపకార్థం అతనికి ఏమీ యివ్వ నందుకు ఇప్పుడు విచారిస్తున్నా. కాని, ప్రయోజనం?

భూపతి ఎన్నడూ మరపుకు రాడు! కళ్ళ యెదుట మసలుతూనే వుంటాడు!

అహమ్మదాబాద్, మే 22—ఇండియా ప్రభుత్వం తాను తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికలన్నింటిని అమలుజరిపడానికి పనికి అవసరమైన కార్యక్రమ వివరాలను తయారుచేసింది. ఇండియా ప్రభుత్వంలో ఇరిగేషన్ అండ్ పవర్ మంత్రి శ్రీ కైలాస్‌నాథ్ హాతీ నేతృత్వ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

విజ్ఞానం పరమావధి

తర, తమ విభేదాల నిర్మూలనమే

ఆంధ్ర దేశంలో రాజకీయ మహాసభలతో బాటు వైజ్ఞానిక సభలను కూడ ఏర్పాటు చేయడం పరిపాటి అయింది. ఈ పరిపాటి ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేదు. ఈ విషయంలో ఆంధ్రులదే ముందడుగు అనే చెప్పవచ్చు. ఇట్టి వైజ్ఞానిక మహాసభల ఉద్దేశ్యం పాటి ప్రజలను సంస్కార సంపన్నులనుగా చేయడానికి విజ్ఞాన ప్రచారం చేయడమే. భారతీయ విజ్ఞానం పురాతనమైంది. దన్న విషయం జగమెరిగినదే. మన విజ్ఞానం ఈశ్వర స్వరూపం వలే విశాలమైనది కలదు. ఈ విశాలరూప సందర్శనం ప్రతి భారతీయుని పరమ లక్ష్యం. విశాలమైన ఈ విశ్వరూప సందర్శనం తనను, తన కుటుంబమును తన సంఘాన్ని, తన తన దేశమును మాధ్యమంగా జేసుకుని తాను సాధించగలనని భారతీయుని నమ్మకం. ఇది పరంపరాగతంగా మనకు లభించినది. తన ఈ దూరదృష్టు విడిచి పేదమూర్ఖుడు స్థోయినప్పుడు తన జీవితం విఫలమని అతనికి దృఢనమ్మకం వుంది. భారతీయ విజ్ఞానానికి ఈ నమ్మకమే పునాది వంటిది. విజ్ఞానానికి గమ్యస్థానం ఈశ్వర సాక్షాత్కారం. ఆ స్థానానికి చేరేమార్గం మానవసేవ. ఈ మార్గాన్ని పోగలిగే వాడూ కొంటు న్నాం. నా అభిప్రాయంలో విజ్ఞానం అంటేకూడ సంస్కృతిఅన్న మాటే ఎక్కువ అనుకూలమైంది. సంస్కృతి శిష్టానికి విజ్ఞానంవలే వ్యక్తిపరమైన అర్థంకూడావుంది. సంఘంమీద ఆధారపడి, సంఘంకాకుండా సంఘపరమైన అర్థకృత్యాలలో ఇది, సంఘ సేవ చేస్తూ తనజ్ఞాన పరాక్రమాన్ని అంతా సంఘానికి సమర్పించేవ్యక్తి సుసంస్కారి కూడా అయితేరాలి. ఇట్టి సంస్కారాలు కల్పించడానికి సంఘం అనేక విధాలైన కట్టుదిట్టాలను చేసుకుంటూ వచ్చింది.

అందువల్ల సంస్కృతి, విజ్ఞానం రెంటినీ సమన్వయం చేసుకొని సమానంగా అభివృద్ధి లోకి వస్తేనేగాని సంఘం సర్వతోముఖాభివృద్ధి పొందదు. ఉత్తమ సంస్కారాలు సంపాదించడానికి వినయము, అంటే నమ్రత అంటే కట్టుబాటువుండాలి. తనంతట తాను ఈ సంస్కృతి పొందలేనటువంటివ్యక్తులను రాజ్యంవిధివారా, అంటే శాసనంద్వారా శాసిస్తుంది. దానినే విధేయత అని పేరు. అందువల్లనే మనపెద్దలు వినయ విధేయతలకు విశేషమైన ప్రాధాన్యాన్నిస్తూ వచ్చారు. ఇటి వినయ విధేయతలు సంఘంలో వివిధగా వ్యాపించడానికి సంస్కారపూర్వమైన శిష్టజనుల ప్రవర్తన, స్వయంశాసితమైన, సంఘ మయిగుల, నాయకుల మార్గదర్శనము చాలా అవసరం. వినయ విధేయతల యొక్క అంతిమ లక్ష్యం శాంతిపూరితమైన జీవితం, అందువల్లనే ప్రపంచములోని మతాలన్నీ తమ పరమలక్ష్యం "శాంతి" యని అంగీకరించాయి. హిందువులు ధార్మిక, సాంఘిక, క్రతు కార్యములకు చివర "ఓం శాంతిః శాంతిః శాంతిః" అని చదువుతారు. మహాత్మ దీయులు ఒకరి నొకరు కలుసుకొన్నప్పుడు "సలాం అలేకుం" అంటారు. సలాం అంటే అరబ్బీ భాషలో శాంతియని అర్థం. ఈమాటను ఆధారంచేసుకొని ఇస్లాం మతం ఏర్పడింది. ఇస్లాం అంటే శాంతియుతమైనదని అర్థం. క్రైస్తవులు కూడా "ఆమేన్" అని శాంతిని అభిలషిస్తారు. ప్రాచీనతమమైన బౌద్ధ, జైనధర్మాల్లో కూడా శాంతికి వున్న స్థానం మరొకదానికిలేదు. హిందూ సంస్కారాలు, శిశువు జన్మించినప్పటినుండీ పెరిగి పెద్దవాడయ్యి, సామాన్య జీవితాన్ని నిర్వహించి, దేహాన్ని విడిచిపెట్టేవరకూ ప్రతి స్థితిలోనూ శాంతి చేస్తూనే వుంటారు. ఈ విధంగా మనోశాంతి, గృహశాంతి, గ్రామ శాంతినికూడ మనం అభిలషిస్తున్నాము. అందువల్ల మనుష్యునియొక్క పరమావధి శాంతి యని ఏర్పడింది. ఇట్టిశాంతి మనుష్యుడు పొందగలిగేది ఎట్లా? శాంతిసాధనకు కావలసిన సాధన సామగ్రిలో బలవత్తరమైన పరికరం అహింస. ప్రతివ్యక్తీ అహింస ను ఆశ్రయిస్తేనేగాని శాంతిని సంపాదించలేడు. మహాత్మాగాంధీ ప్రసంగానికి ఇచ్చిపోయిన ఈ అహింస ఆయుధము పురాణాల్లో మనం చదివే "నారాయణాస్త్రం" కంటే శక్తివంతమైంది. ఈ అస్త్రసిద్ధికి మొట్టమొదట మనకు దీని ప్రాశస్త్యంలో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడాలి.

శరీరపోషణకు ఆహారం, అచ్ఛాదనం, ఆవాసం అవసరమైనట్లుగానే ఆదేవిధంగా మనోపోషణకు భావప్రేరణ, ఉద్రేకం, భావ ఉన్మాదంతో పాటు భావ సమన్వయం కూడా అవసరం. పుట్టుకతోనే మనకు లభించే గుణాలు కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలను మనం సరిగా అర్థం చేసుకొని వాటిని వశపరచుకొంటేనేగాని పురుషార్థములను సాధించలేము. మన పరిసరాలనుబట్టి, వాతావరణాన్నిబట్టి, ఆచర్యశుద్ధినిబట్టి మన మనుష్యులో ఉత్పత్తి అయ్యే గుణాలయొక్క విలువలు మారుతూవుంటాయి. ఎక్కువవిజ్ఞాన చైతన్యం కలిగిన వ్యక్తి ఆచర్యశుద్ధి లేకపోతే అహంకార మాత్సర్యములకు లోనై మిగతా దుష్టగుణములకు కూడ బానిస కావచ్చు మనకు కావలసిన ఆచర్యము ఏదో కూడ మనం తెలుసుకోవాలి.

బుద్ధి గమ్యమైన, హృదయ గమ్యమైన జ్ఞానం అంటా మన అనుభూతి మీదను, మన జిజ్ఞాస మీదను ఆధారపడి వుంటుంది. మన సమస్త శాస్త్రాలు, కావ్యాలు, కళలు ఉత్పత్తియై ఈ అనుభూతిని, జిజ్ఞాసను పెంచేవిగా వుండాలి సామాన్య కుటుంబంలో పుట్టిన ప్రతి మనిషీ ఉత్తమ సంస్కారం పొందడానికి అనుభూతి పొందేది ఎలా? జిజ్ఞాసను విస్తరించేది ఎలా అన్న ప్రశ్న సాధారణంగా తడుతుంది. విజ్ఞాన సభలంటే సర్వ సాధారణంగా ఆటలు, పాటలు, నాటకాలు, కథలు, సంగీతం, సాహిత్యం యొక్క వేరువేరు స్వరూపాలని చూచి, విని, చేసి, అనుభవించి, ఆనందించడమని సాధారణంగా మనం అనుకుంటాం. ఇది నిజమే. వీ టన్నిటికీ ఉద్దేశ్యం, ఒక ఉద్దేశ్యం, లేక ఒక లక్ష్యం వుంటాయి. ఉద్దేశ్య రహితమై చదువరిని సంస్కారిగా చేయలేని వాఙ్మయమంతా మూటలప్రోగు. సర్వమానవ సమాజశ్రేయానికి కావలసిన ఉచ్చ ఆదర్శాలను పెంపొందింపలేని కావ్యాలు శబ్దరాసులు, ప్రస్తుత స్థితిగతులను శాశ్వత సత్యాలమీద ఆధారపరచి సర్వజన సముదాయాన్ని మెట్టు మెట్టుగా పైకి తీసుకుపోలేని కవులు, నాటక కర్తలు, దర్శకులు కళాకారుల పరిశ్రమ నిరర్థకం. దైవదత్తమైన ప్రతిభను పొందిజ్ఞానం, సంస్కృతి, కళారంగాల్లో పరాక్రమాన్ని సంపాదించిన ప్రతివ్యక్తి, దానిని సంఘపరం చేయాలి. సంఘం కలహాయిష్టం కాకుండా కలకాలం కలిసి మెలిసి బ్రతకడానికి మన ప్రాచీన విజ్ఞానవేత్తలు తాము ఒంటరిగా చదివిన "సహనావవతు సహనౌ భునక్తు సహవీర్యం కరవావహై, తేజస్వి నావధీ తమస్తు మా విద్విషావహై" అని జపిస్తూవచ్చారు. దీని అర్థం ఈశ్వరుడు మమ్మలిని రక్షించుగాక! అతడు మమ్మ పోషించి వీర్యవంతులనుగా జేయుగాక! మా జ్ఞానం తేజోవంతమౌగాక! మాకు శత్రువులు లేకుండుదురుగాక అని. దీని అర్థం తెలుసుకొని చదువవస్తారు. దీని అర్థం అనుభవించి ఉచ్చరించవస్తారు. ఋగ్వేద కాలంనాటే మన ఋషులు సహచరత్వం, సహసామ్యం, సహానుభూతికోసం పొషించిన మంత్రాల్లో ఈ మంత్రాన్ని చూడండి:—

"సంగచ్ఛధ్వం సంవదధ్వం సంవోమనాంసి జానతాం"-ఒకరి మనస్సులను ఒకరు తెలుసుకొని కలిసి నడుస్తాం, కలిసి పలుకుతాం.

సంస్కృతి అనేది మనుష్యులందరికీ చెందినది. దేశాన్నిబట్టే, కాలాన్ని బట్టే, సంఘాన్నిబట్టే అది మారదు. సత్యాలమీద ఆధారపడి వున్నదే సంస్కృతి. కాని పరిస్థితులు అవసరతవలనవల్ల నితంగా వచ్చిపడే శక్తులయొక్క వల్ల గలిగిన మార్పుల మూలాన ఒక్కొక్కప్పుడు ఒక సత్యాన్నే విధంగా చూస్తాయి. విశ్వసంస్కృతి ఏకమేఅని చెప్పడానికి మన పూర్వులు,—"ఏకం సత్ విప్రా బహువదంతి"—సత్య మనేది ఒక్కటే, కాని జ్ఞానులు దానిని బహు విధాలుగా చెప్పుతారు. దీనినిబట్టి మన సంస్కృతిలో మనం సర్వజనాభ్యుదయంకోసంచేసే ప్రతి కార్యానికి కావలసిన శేతోపరంగా మంత్రాలు, తంత్రాలు, యంత్రాలను కార్యాచరణలోకి తీసుకొని రావడానికి సవిధివచ్చే తంత్రాలు—ప్రణాళికలు—వుతేడుస్తుంది. మనం నిర్మించు [illegible] యంత్రాలు మాత్రమే [illegible] సంఘం, రాజ్యాలయొక్క [illegible] వ్యయ పరచి సర్వోదయ [illegible] పోతే నిరర్థక మౌతుంది. సర్వోదయాన్ని సాధించడానికి కావలసిన మంత్ర, తంత్ర, యంత్రాలన్నీ సమకూర్చి మనకి మహాత్మాగాంధి ఇదివరకే ఇచ్చివున్నారు. ఆయన తన దేశాలను విస్మరించకుండా, శక్త్యనుసారం ఆచరించ గలిగితే విజ్ఞానం దేశం అంతా వెల్లి విరుస్తుంది.

[శుక్రవారం సాయంత్రం జరిగిన విజయవాడ శాఖాకాంగ్రెసు రాజకీయ వైజ్ఞానిక మహాసభలలో శ్రీ సత్యనారాయణగారు చేసిన అధ్యక్షోపన్యాసమే పై వ్యాసం.
—ఎడిటర్.]

పెన. రాలే
ఇండియాలో తయారుచేయబడు ఈ సైకిల్లో రాలే శ్రేష్ఠత ప్రవేశపెట్టబడినది
రాలే హబ్
డిస్ట్రిబ్యూటర్లు: సెన్ & పండిట్ లిమిటెడ్
SAX 13 TG

Lovely Hair
తళతళ మెరయు అందమైన శిరోజముల కొప్పులన్న యువతీమణులకు సరదా. ఎందువల్ల నవగా, వారి సౌందర్యము కొప్పులలో నుండునని వారికి తెలియును. శిశువుకికి "కాస్ట్రా